సూర్య
నవ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 2 | జూలై | 2024 | పేజీలు : 8



## జిల్లా ప్రజలకు గొప్ప భరోసా కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి కొండా సురేఖ, మేయర్ సుధారాణి

కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కొండా సురేఖ



2 లో

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి జూలై 1మేజర్ న్యూస్(సూర్య): గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో నర్మద గార్లతో కలిసి ప్రజల నుండి మిగతా 2లో..

ఫిర్యాదులను పరిష్కరించే విధంగా

# వెంటనే చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి , జూలై 01, మేజర్ న్యూస్: సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మిగతా 2లో..





2 లో

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

## జనగామ కలెక్టరేట్‌లో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం



2 లో

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎస్.ఐ



2 లో



## సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

2లో..



# తెలుగుదేశం పార్టీ నేత సూరిబాబు 21 వ వర్ధంతి


**సూరిబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు, నాయకులు బంధువులు**



వెంకటాపురం నూగూరు, జూలై 1 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా మండల కేంద్రమైన నూగూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ ఆత్మకూరి సూర్యప్రకాశరావు సూరిబాబు 21 వర్ధంతి ని వెంకటాపురంల కేంద్రంలోఅండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న స్వర్గీయ సూరి బాబు శిలా విగ్రహానికి పలువురు ప్రముఖులు నాయకులు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు సూరిబాబు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి నరసింహామూర్తి కూసంసాంబ శివ రావుపలువురు అభిమానులు, బంధువులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరు ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలను రక్షించండి...!

**కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారదదేవికి వినతి**



చెన్నారావుపేట జులై 1 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను రక్షించాలని కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని కోరారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ భాషమియా మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు.

ప్రధానంగా పాఠశాల భవన నిర్మాణం పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షం వస్తే బడి నిండా నీరు నిలిచి విద్యార్థులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. వెంటనే పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. జిల్లా కలెక్టర్ సత్య శారదదేవి స్పందించి డీఈఓ వాసంతి స్థానిక విద్యాధికారులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలతో పాఠశాలను అభివృద్ధి చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్, అడ్వైజర్ ఊడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సభ్యులు కాస రాకేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సిఐ.ఎస్ఐ లను సన్మానించిన**

# ఓడ బలిజ సంఘం నాయకులు




ఏటూరు నాగారం,జులై 01,( మేజర్ న్యూస్ సూర్య ): స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్. ఎసై ఎస్కె తాజుద్దీన్ లను సోమవారం ఓడ బలిజ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గోదావరి నది తీర ప్రాంతంలో ఉంటూ, చేపల వృత్తినే ప్రధాన వృత్తిగా భావించి చేపల వేటను సాగిస్తూ జీవనం గడుపుతున్నామన్నారు. గోదావరి వరదలు సంభవించినప్పుడు అత్యధికంగా ఓడ బలిజ లు తీవ్రంగా నష్టపోతున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఓడ బలిజలకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని ఇప్పుడిప్పుడే, తాము గుర్తింపు దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడ బలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్. రాష్ట్ర నాయకులు గార పోశాలు. బోటా రమణయ్య. నాయకులు గార మహేష్. బొల్లె పెద్దన్న. తోట నాగేశ్వరరావు. బొల్లె లచ్చ బాబు. తోట మహేష్. వంగాల వీరన్న. గార రవి. గార నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.2

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి...!

**గొల్లపల్లెలో చోటుచేసుకున్న సంఘటన**



చెన్నారావుపేట జూలై 1 (సూర్య మేజర్ న్యూస్): విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లె గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోతు రమేష్ కు చెందిన రెండు ఎద్దులు మేత మేయడానికి గ్రామ శివారులోకి వెళ్లాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో మేత మేసుకుంటూ ప్రమాదవశాత్తు ఎద్దు ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.1 లక్ష వరకు ఉంటుందని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు బానోతు రమేష్ కోరాడు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు**

**బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి**

**జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 01జూలై మేజర్ న్యూస్: జులై 01 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు , చైల్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ పరిధిలో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు.

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ -గీ సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎస్పి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ముస్కాన్- గీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాల కార్మికులు వారు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే, అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ది సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసు లకు సమాచారం అందించాలని తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముష్కాన్ పోలీసు నోడల్ ఆఫీసర్ డిఎస్పి నారాయణ నాయక్, సి డబ్ల్యూ సి చైర్మన్ దామోదర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కొమురయ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, ఇన్స్పెక్టర్లు రవీందర్, రమేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, భూపాలపల్లి, కాటారం ఆపరేషన్ మస్కాన్ టీంలు పాల్గొన్నారు.

# ఎంపీ బలరాం నాయక్‌కి టిపిసిసి ఇవ్వాలి

### కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులురత్నపురం యాకయ్య



నెల్లికుదురు జూలై 1 మేజర్ న్యూస్(సూర్య): ఎస్టి సామాజిక వర్గానికి చెందినపోరిక బలరాం నాయక్ ప్రజలకు అనేక అభివృద్ధి పనులను చేశా రని, ప్రజలకు ఉపయోగపడేనాయకుడు బలరాం నా యక్ అని గ్రామశాఖ అధ్యక్షు లు రత్నపురం యాకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రత్నపురం యాక య్య,ఓబిసి మండల అధ్యక్షు లు నరసయ్య తో కలిసిమాట్లాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా బలరాం నాయక్ నినియమించాలనిప్రభుత్వాన్ని కోరారు. ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగాఅభివృద్ధి పనులు చేయడంలో బలరాంనాయక్ ముందుంటారని ,అన్ని అర్హతలు ఉన్నటువంటి బలరాం నాయక్ పిసిసి పదవిదక్కాలని అన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జులై 01(మేజర్ న్యూస్ సూర్య): సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించిన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు భరోసా కల్పించారు . ఆర్థిక సహాయంగా బియ్యం, కూరగాయలు, వంట సరుకులు అందజేసి మల్లయ్య ఆత్మ అక్కడున్నా తన ఆత్మకు శాంతి కలగాలన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, గ్రామ యూత్ నాయకులు తాటి లచ్చులు, ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు డేగల బాణయ్య, కోడూరి చంటి, కుమ్మరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎంపీపీ మాధవి



నెల్లికుదురు జూలై 1 మేజర్ న్యూస్(సూర్య) కాలుష్యాన్ని నివారించడంలో చెట్లు ప్రథమ పాత్ర పోషిస్తాయని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల ఆవరణంలోఎంపీపీ ఎర్రబెల్లి మాధవి మొక్కలు నాటివనమహోత్సవకార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసిప్రారంభించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ నేటి సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు నాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్, ఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పార్థసారథి,ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కే శ్రీనివాస్,ఎంపీటీసీ వెన్నాకుల వాణి,కో ఆప్షన్ సభ్యులుఎండి రహమాన్,పంచాయతీ కార్యదర్శి కొచ్చర్ల వెంకటేశ్వర్లు, ఏపీవోమాధవి ,ఏపీఎం వరదయ్య,ఐకెపిసిసిలు రామానుజం, మహేందర్, బొడ్డు వెంకటేశ్వర్లు,బండపల్లి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,వివో ఏలుతదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తొర్రూరు జూలై 1 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రురు మండలం ఫతేపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమ హోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన స్థానిక శాసన సభ్యురాలు మామీదాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతి నిధులు అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు యూత్ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన యంత్రాలతో అధిక ఉత్పత్తి సాధించాలి

### మేనేజర్ భాను ప్రసాద్



గణపురం జులై 01 మేజర్ న్యూస్ సూర్య: నూతన ఎస్ డి ఎల్ యంత్రాలతో అధిక ఉత్పత్తి సాధించాలని మేనేజర్ భాను ప్రసాద్ అన్నారు. సోమవారం కే టీ కే 8ఇంక్లైన్ లో నూతన ఎస్ డి ఎల్ యంత్రాలను వేద మంత్రాలతో పూజలు నిర్వహించిన అనంతరం గని లోపలికి పంపించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ భాను ప్రసాద్, రాంబాబు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఆధునిక పరికరాలు ఉపయోగించడం ద్వారా ఖనిజ ప్రొడక్షన్లో గణనీయమైన పెరుగుదల సాధ్యం అవుతుందని. ఇది కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో మనకు సహాయపడుతుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పీట్ సెక్రటరి శంకర్, రాజేష్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పోస్టర్ మేకింగ్ పోటీల్లో డిఏవి విద్యార్థుల ప్రతిభ



గణపురం జులై 01 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆద్వర్యంలో వరల్ ఎన్విరాన్ మెంట్ కే-2024 సందర్భంగా 29న నిర్వహించిన కాంపిటిషన్ ఫర్ ఎకో క్లబ్ స్టూడెంట్స్ లో డి.ఎ.వి పాఠశాల కెటిపిపి నుండి జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ పోటీల్లో డిఏవి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ స్థానం. నిహారికీ 8వ తరగతి పోఎట్రి రైటింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం చిన్మయి 9 వ తరగతి లు ఉత్తమ ప్రతిభ కనబరచగా విద్యార్థులను కెటిపిపి సి.ఇ.సిద్దయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ ప్రసాద్ , గైడ్ టీచర్ పవన్ కుమార్, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అభినందించారు.




# పాఠశాల వనరుల అభివృద్ధి కొరకు పదివేల116 రూ. విరాళం



వెంకటాపురం నూగూరు, జూలై 1 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా మండల కేంద్రము లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనరుల అభివృద్ధి కొరకు, పదివేల116 రూ. విరాళం అందించారు స్వర్గీయ ఆత్మకూరి సూర్యప్రకాశరావు (సూరిబాబు) 21వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరి పట్టాభి, గుడవర్తి నరసింహమూర్తి, స్వర్గీయ సూరిబాబు కుటుంభీకులు పాఠశాల వనరులు, అవసరాలకు సహాయా ర్థంగా 10వేల116 రూ. హెచ్.ఎం జి వి వి సత్యనారాయణ కు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన వనరులను సమకూర్చగలమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వి వి సత్యనారాయణ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్టెం లక్ష్మీనారాయణ చలమయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, గడ్డం వివేక్, గణేష్ వెంకటేశ్వర్లు, రవి, పాఠ శాల ఉపాధ్యాయులు బోల్లే శ్రీనివాస్, శేష నరసింహారావు, శ్రీరామమూర్తి,వెంకటేశు, రామ్ కోటి,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కలపైనే జీవుల మనుగడ

### ఎంపీటీసీ అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి



కేసముద్రం,జూలై 1,మేజర్ న్యూస్ (సూర్య): మొక్కలపైనే జీవుల మనుగడ ఆధారపడి ఉందని అమీనాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో ఎంపీటీసీ అంబటి లక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష,ఫీల్ అసిస్టెంట్ మల్లయ్య పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అన్నారు.మొక్కలను నాటిన తర్వాత సిబ్బంది వాటిని సంరక్షించి పెద్ద చెట్టు అయ్యే వరకు విధిగా కాపాడాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో,వ్యవసాయ భూములలో విరివిగా మొక్కలు నాటాలని ఎంపీటీసీ అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,సామ సుధాకర్ రెడ్డి,లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, పోతుల రవి, ఇనుముల కరుణాకర్, కుక్క ముడి సురేష్, జన్ను శ్రీను, ఆశా వర్కర్స్ కళ్లెం సీనమ్మ, సోమారపు మహేశ్వరి ,సీఏ కొంగర స్వర్ణలత తోపాటు పలువురు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ భవాని శంకర్ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

### తిడుగు గ్రామాభివృద్ధి పనులకు సహకరిస్తా

### నాలుగు సంవత్సరాల్లో ఋణం తీర్చుకుంటా

### అవినీతికి లేకుండా నిజాయితీగా పని చేస్తా

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,జులై1మేజర్ న్యూస్(సూర్య): అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పని చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జఫర్గఢ్ మండలం తిడుగు గ్రామంలోని శ్రీ భవాని శంకర్ దేవాలయంలో గుడి నిర్మాణ దాతలు బజ్జూరి పద్మావతి కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఐదవ వార్షికోత్సవ మహోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ భవాని శంకర్ భగవాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలపై, తిడుగు గ్రామ ప్రజలపైన ఉండాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ దేవుని ఆశీర్వాదంతో ప్రజలందరి ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని అలాగే పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్



కడియం కావ్య ఎంపీగా గెలిపించారని పేర్కొన్నారు.తనతోపాటు తన కుటుంబం మొత్తం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే విధంగా ఎటువంటి పొరపాటు చేయకుండా, అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పని చేస్తానని దేవుని సన్నిధిలో హామీ ఇస్తున్నాని అన్నారు. తిడుగు గ్రామానికి సంబదించిన ప్రధాన సమస్య గర్నేపల్లి నుండి తిడుగు, సాగరం మీదుగా జఫర్గడ్ మెయిన్ రోడ్ కు వెళ్లే రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉందన్నారు. రాబోయే 6నుంచి 9నెలలో డబుల్ రోడ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు,అదనంగా అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేయిస్తానన్నారు. ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టిసారించి తన శక్తి మేరకు అధిక నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, చక్కని పంటలతో ఉండే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదరపు రజిత యాకయ్య, మాజీ సర్పంచ్ నల్లతీగల మణెమ్మ భాషా,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం యాకయ్య,మణికంఠ,కడియం యువసేన మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాములు నవీన్,జిల్లా నాయకులు కట్ట మనోజ్ రెడ్డి,అన్నెబోయిన భిక్షపతి,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్ జులై 01 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి న దరఖాస్తులు రావడం జరుగుతుందని ఆ దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు.

సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖా స్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. నేడు జిల్లా నలుమూలల నుండి 72 మంది ప్రజా వాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు జవాబుదారీగా ఉండాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 01 మేజర్ న్యూస్: పోలీసులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 19 ఫిర్యాదులు ఎస్పి స్వీకరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు, తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి, సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.

# రాజధాని ఎ.సి బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఆర్టీసీ,పలువురు అధికారులు



ఏటూరునాగారం, జులై 01,( మేజర్ న్యూస్ సూర్య ): మండల కేంద్రం బస్టాండ్, నుండి హైద్రాబాద్ వరకు ఆర్టీసీ ఏ.సి బస్ సర్వీస్ ను డి.ఎం జి.సురేష్, ఆధ్వర్యంల, స్థానిక సి. ఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజొద్దీన్ , స్పెషల్ ఆఫీసర్ రఘు , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ కలిసి, సోమవారం ఏసీ బస్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు,పెండ్యాల ప్రభాకర్ ,ఆర్టీసీ కంట్రోలర్ ఎస్.సత్తయ్య, ఎన్.శంకర్ తదితరులు పాల్గొన్నారు. కంట్రోలర్ లు విలేకరులతో మాట్లాడుతూ,ఇట్టి సర్వీస్ ఉదయం 11 గంటలకు ఎటూర్ నాగారం నుండి ఉప్పల్ వరకు సర్వీస్ నడపబడును.ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలకు,మరల ఏటూరు నాగారం నుండి హన్మకొండ వరకు ఏసీ బస్ సర్వీస్ నడపబడును అని తెలిపారు. ఏ.సి బస్ చార్జి వివరాలు.. ఏటూరు నాగారం నుండి ఉప్పల్ వరకు ఒక్కొక్కరికి 620 రూపాయలు,ఏటూరునాగారం నుండి హన్మకొండ కు 280 రూపాయలు.చార్జి ఉంటుంది అని తెలిపారు ఇట్టి సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోగలరు అని ఈ సందర్భంగా పలువురు అధికారులు కూడా ఒక ప్రకటన లో ప్రయాణికులకు తెలిపారు.





# ఆయిల్ పామ్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన

పర్వతగిరి (జులై 1) సూర్య న్యూస్: రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో , పర్వత గిరి, రాయపర్తి నెక్కొండ మండలాలకు చెందిన రైతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట అశ్వారావుపేట లలో గల ఆయిల్ పామ్ తోటలలో సందర్శనకు తీసుకెళ్లడం జరిగింది మరియు ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ ని కూడా సందర్శించడం జరిగింది కార్యక్రమాల్లో రైతులకు ఆయిల్ పామ్ సాగు మరియు ప్రాసెసింగ్ గురించి కూడా వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి ఖ శ్రీనివాస్ సుస్మిత రావు ,రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ ఎక సతీష్ డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత, ఆయిల్ పామ్ ఫీల్ ఆఫీసర్లు దేవరాజు, రిషి , ప్రణయ్ అఖిల్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవం మన అందరి కర్తవ్యం

## చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు



చెన్నారావుపేట జూలై 1 (సూర్య మేజర్ న్యూస్): వన మహోత్సవం మన అందరి కర్తవ్యం అని చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు అన్నారు. ఆయన సోమవారం ఉపాధి హామీ ఎపిఓ అరుణ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ లతో కలిసి ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయం ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా మహిళలు, సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో నర్సరీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామని ప్రతి ఇంటికి పూలు, పండ్లు, నీడనిచ్చే 6మొక్కలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని పెద్ద ఎత్తున ముక్కలు నాటవలసిందిగా పిలుపునిచ్చారు.ఏపిఎం ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ సంఘాలు, చిన్న సంఘాల సభ్యులు ఇంటి ఆవరణలో మొక్కలను నాటి వాటిని పూర్తి సంరక్షణతో పిల్లలతో సమానంగా పెంచాలని ఇది మన మహిళా సంఘ సభ్యుల బాధ్యతగా భావించాలన్నారు.ఈ మొక్కలు ప్రాణం పోసుకుని ఎదిగి వృక్షాలుగా మారినప్పుడే పకృతి సమతుల్యత, పర్యావరణ రక్షణ జరుగుతుందని ఈ వన మహోత్సవం మనందరి కర్తవ్యం గా భావించాలని పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ ఏపీఓ అరుణ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మండలంలో 6 వేల మొక్కలు ఇండ్లలో నాటవలసి ఉందని ఏవెన్యూ ప్లాంటేషన్ తో పాటు, రైతులు వారి పంట పొలాలలో తోటల పెంపకం కోసం సంప్రదించాలని పచ్చని చెట్లు ఆరోగ్యాన్ని ఆహ్లాదాన్ని ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపాధి హామీ ద్వారా సన్న, చిన్న కారు రైతులకు ఆర్థికంగా మేలు జరిగే విధంగా వన మహోత్సవము కార్యాచరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు హైమ, కార్యదర్శి శ్రీలక్ష్మి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత, మంజుల, కట్టయ్య, ఎంఎస్ఏ పుష్పాల రజిత, ఆపరేటర్ ఉమ, వివోఏలు హైమ, మహేందర్, పర్వీన్, మహిళా సభ్యులు, పాల్గొన్నారు

# యోగ ఆచరిస్తే ఆరోగ్యం ఆనందాయకం

## ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్

ఏటూరునాగారం, జులై 01,( మేజర్ న్యూస్ సూర్య ): అంతర్జాతీయ యోగా దినోత్సవం, దశాబ్ది మహోత్సవం సందర్భంగా ఏటూరునాగారం లోని, తెలంగాణ గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం, యోగా అవగాహన, ఆచరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో, కళాశాల సిబ్బందితో, ఉపాధ్యాయులతో పోలీసుల తో యోగాసనాలు వేయించారు.ఈ సందర్భంగా గురుజి యోగి రాంబాబు విలేకరులతో మాట్లాడుతూ, వివిధ రకాల ఆసనాలు, విద్యార్థులకు పతాంజలి, మహర్షి అష్టాంగ రాజమార్గము, గౌతమ బుద్ధుడి ధ్యానము, ఆనాపాని ధ్యానం, ప్రాణాయామం చేయించారు .సమగ్ర వ్యక్తిత్వ వికాసాలతో,పాటు మనకు ఏకాగ్రత,జ్ఞాపకశక్తి ,చురుకుదనం, ఉత్సాహం, ఏకసంతాహ గ్రహీత, నాడి మండల శుద్ధి, వాక్చాతుర్యం శారీరక, మానసిక, సామాజిక, సంతులనత, ఆనందం, ఆరోగ్యం ఆత్మ జ్ఞానంతో వసుదైక, కుటుంబాల గొప్పతనం ఆరోగ్యంతో జీ విస్తామని తెలుపుతూ, ఈ సందర్భంగా అనేక విషయాలు





చెప్పారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ ,మాట్లాడుతూ మన దేశంలో, పుట్టిన యోగ ను ఆచరించడం ద్వారా ఎన్నో లాభాలు,మనకు శారీరక దృఢత్వం, కలుగుతాయని అన్నారు.ప్రతి ఒక్కరూ చిన్నపాటి నుంచే యోగ జీవతం లో భాగం చేసుకోవాలని కోరారు.వికాసం బుద్ధి యోగ ద్వారా మాత్రమే లభిస్తాయి అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు పొడెం. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, నిత్య దినచర్యలో భాగంగా యోగాని ఆచరిస్తే మంచిదని అన్నారు.అలాగే స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ, యోగ ద్వారా బాలబాలికలు రేపటి జ్ఞాన విజ్ఞానం, ఉన్నవారిగా తయారవుతారని వారికి తెలిపారు.బాల్య దశలోనే యోగ విషయాలను, గొప్పతనంను, నేను ఇంతకుముందు తెలుసుకున్నానని అన్నారు. విద్యార్థులు కూడా బాల్య దశ నుంచి యోగ మీద అవగాహన పెంచుకొని ఆచరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు.ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, యోగా చేస్తే చాలా జబ్బులను రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. యోగా చేస్తే జబ్బులు పోతాయి చేయకపోతే డబ్బులు పోతాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రీతి యాదవ్ మాట్లాడుతూ, సనాతన యోగాను భారతీయ



విశిష్టతను తెలుపుతూ, యోగ తో మన సంస్కృతి సంప్రదాయాలకు, వున్న బంధం ను తెలియజేస్తూ ప్రతి ఇంటికి యోగ గొప్పదనాన్ని తెలియజేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వివేకానంద విద్య నికేతన్ ప్రిన్సిపల్ పెండ్యాల ప్రభాకర్, పోలీస్ సిబ్బంది, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది,వైస్ ప్రిన్సిపల్ ప్రీతి ఎన్సిసి రాధిక, సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజోద్దీన్,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు పొడెం కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అజ్ఞాత మావోయిస్టులకు ఎవరు కూడా సహకరించవద్దు

### సమాచారం మాకు, నగదు బహుమతి మీకు

### సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్ఐ ఎస్కె తాజుద్దీన్ కరపత్రాల్లో వెల్లడి


ఏటూరు నాగారం,జులై 01,( మేజర్ న్యూస్ సూర్య ): ఏజెన్సీ గ్రామీణ అటవి ప్రాంతాలలో, ప్రజలు అజ్ఞాత మావోయిస్టులకు ఎవరు కూడా సహకరించవద్దంటూ, మావోయిస్టుల వివరాలతో వాల్ పోస్టర్లు కరపత్రాలను, మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రధాన కూడలిలలో ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై ఎస్కె తాజుద్దీన్. వాల్ పోస్టర్లను అంటించి కరపత్రాలు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భం






గా వారు మాట్లాడుతూ వాల్ పోస్టర్లో ఉన్న వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసు వారికి నేరుగా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమాచారం తెలియజేసిన వారికి పోస్టర్లో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు. ప్రజల అందరి మధ్యలో ప్రజా జీవనములోకి వచ్చి. ప్రజా సమస్యలపై చట్టబద్ధంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడీ చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలని అన్నారు. సమాచారానికి, మా యొక్క ఫోన్ నెంబర్.8712670100 ములుగు ఎస్పీ. శబరీష్.8712670104 ఏటూరు నాగారం ఏఎస్పీ.8712670113 సిఐ అనుముల శ్రీనివాస్.8712670090. ఎస్సై ఎస్కె తాజుద్దీన్ లకు,సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో పదవి విరమణ సహజం



పరకాల, జులై 01, మేజర్ న్యూస్: ఉద్యగ జీవితంలో పదవి విరమణ తప్పదని పరకాల రెవెన్యూ అధికారి శివ అన్నారు. ఆదివారం సాయంత్రం పరకాల తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న తోట సులోచన పదవి విరమణ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. తోట సులోచన 39 సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయాలలో పనిచేస్తుందన్నారు. 39 ఏళ్లలో ఎంతోమంది తాసిల్దార్ ల వద్ద నమ్మకంగా అంకితభావంతో ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసిందన్నారు. చెప్పిన పనిని తూచా తప్పకుండా పాటించడమే కాకుండా సమయపాలనను పాటించి అధికారులకు అందుబాటులో ఉండి ప్రజలకు ఎన్నో రకాలైన సేవలను ఆమె అందించిందన్నారు. సులోచన తన 39 సంవత్సరాల ఉద్యోగ సమయంలో మొదట రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో పరకాలలో శాయంపేట తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసి పరకాలలో పదవి విరమణ పొందడం జరుగుతుందన్నారు. పరకాల డివిజన్లోనే తన ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసుకోవడం తనకు సంతోషంగా ఉందని సులోచన తెలిపారు. అధికారుల వద్ద తాను ఎప్పుడు చిన్న మాట కూడా పడలేదని ఆమె గుర్తు చేశారు. అధికారులు చెప్పిన పనిని వెంటనే చేసి పెట్టిన దానిని ఆమె అన్నారు. మిగిలిన జీవితాన్ని కుటుంబంలోని పిల్లలతో కలిసి గడుపుతానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

డోర్నకల్ జూలై 01: మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి.శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ రేపు (మంగళవారం)డోర్నకల్ మండలంలోని తోడేళ్ళగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పనులు సందర్శన కోసం ఉదయం 9 గంటలకి రానున్నాట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీష్ తెలిపారు.డోర్నకల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.



## శిథిలావస్థలో శివాలయం

### గుప్తనిధుల కోసం శివలింగం ధ్వంసం

### దేవాలయం చుట్టూ భూములు కబ్జా

ఆత్మకూరు జులై 01,(సూర్య న్యూస్): ఆత్మకూరు మండలం లోని పెద్దాపురం, లింగమడుగుపల్లి గ్రామల మధ్య లో ఉన్న శివాలయం తెలంగాణలో చిన్న రామప్ప దేవాలయంగా ప్రసిద్ధి కెక్కిన దేవాలయం, కాగా ఈ గుడి కాకతీయుల కాలంలో గణపతిదేవరాజు, రాణి రుద్రమ్మ ఆధ్వర్యంలో నిర్మించారని చరిత్ర చెబుతోంది. నాటినుండి నేటి వరకు ప్రతిరోజు శివునికి పూజలు జరుగుతున్నాయి.కాగ గుడి గోడలు పగుళ్ళతో బిటలు వారి చేతులావస్థలో ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. నిత్య పూజల కోసం గుడికి వెళ్లాలంటే భయం వేస్తుందని ప్రజలు చెప్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ గుడి వైపు రాకపోవడం భక్తులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడి భూమిని చుట్టూ ప్రక్కల రైతులు ఆక్రమించుకుంటున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు , అధికారులు గుప్తానిధుల కోసం విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకొని, గుడికి నిధులు కేటాయించి తగిన భద్రత కల్పించాలని గ్రామస్తులు భక్తులు కోరుతున్నారు.



# గీతా కార్మికునికి గాయాలు



చిట్యాల, జులై 1మేజర్ న్యూస్: మండలంలోని ముచినిపర్తి గ్రామానికి చెందిన మూల తిరుపతి(38) అనే గీతా కార్మికుడు ఆదివారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి కింద పడి గాయాల బారిన పడినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన తిరుపతి తన వృత్తిలో భాగంగా రోజులాగానే తాటిచెట్టు ఎక్కుతుండగా కాలు జారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో కుడికాలుకు, నడుముకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కుటుంబ సభ్యులు హన్మకొండలోని ఆసపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయాల బారిన పడిన గీతా కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, స్థానిక గౌడ సంఘం పెద్దలు కోరుతున్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం

### మండల వైద్యాధికారిని సన్మానించిన ఎంపీపీ



కాటారం, జూలై 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలను చర్చించారు. ఆసుపత్రి ఆవరణంలో పిచ్చి మొక్కలు తీపించుట, మొక్కలు పెంచుట, ల్యాబ్ లో రియోజనట్స్ కొనుగోలు, బయో మెడికల్ ఫిట్స్ నిర్మాణం, రోగులు కూర్చోవడానికి కుర్చీలు కొనుగోలు, స్టేషనరీ ఐటమ్స్ కొనుగోలు చేయుటకు ఈ సమావేశంలో ఆమోదించడం జరిగింది. కార్యక్రమం అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మండల వైద్యాధికారి మంతెన మౌలికను కాటారం ఎంపీపీ పథకాన్ని సమ్మయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీణా, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఫర్జానా బేగం, సిహెచ్ఓ నిర్మల, స్టాఫ్ నర్స్ కృపా, అసిస్టెంట్ సుధాకర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దామెర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

### ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్



పరకాల రూరల్ జూలై1 మేజర్ న్యూస్: దామెర పోలీస్ స్టేషన్ ను ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డు తనిఖీ చేసి పోలీస్ సిబ్బందితో విధివిధానాలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా నేటితో ప్రారంభమయ్యే భారత న్యాయ సంహిత.భారత నాగరికత సురక్ష సంహిత. మరియు భారత సాక్ష్య అదినీయం చట్టాల గురించి పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడుతూ పోలీసుల పనితీరుపై ఆరా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు దామెర ఎస్సై కొంక అశోక్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్



జనగామ అర్బన్, జూలై,01. మేజర్ న్యూస్: ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పని సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు.కొన్ని దరఖాస్తు లను తక్షణమే పరిష్కరిస్తూ మరికొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారి చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన ఒడిశాల ఐలయ్య వయస్సు 66 సంవత్సరాల ఉన్నందున ఏ పని చేసుకోలేక పోతున్నానని, తనకు పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు అందించారు. నర్మెట్ట మండలానికి చెందిన ఏదునూరి తేజస్విని తల్లితండ్రులు దరఖాస్తు అందిస్తూ తమ కూతురు దివ్యాంగురాలని మాటలు రావని, నడవలేదని పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ కు చెందిన భాగం యాదగిరి దరఖాస్తు అందిస్తూ కాళ్లు పనిచేయ నందున జీవనోపాధి కష్ట తరమవుతున్నదని తనకు దివ్యాంగు పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరె కొమరయ్య దరఖాస్తు అందిస్తూ తన తండ్రి ఆస్తి 8 ఎకరాలలో 4 ఎకరాలు తనకు భాగం ఇవ్వకుండా అన్న ఆరే ఉప్పలయ్య ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు న్యాయం చెయ్యాలని కోరారు. తరిగొప్పుల మండలం నరసింహపురం కు చెందిన మునిగంటి కేదారి తన దరఖాస్తు అందిస్తూ తాము మొదటి తల్లి సంతానమని తమ తండ్రి రెండవ వివాహం చేసుకొని చనిపోయారని తండ్రి పేరున ఉన్న ఎకరం పొలం తమ మారుతల్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాక విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని తమకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ కు చెందిన వంగ కరుణాకర్ రెడ్డి దివ్యాంగు పింఛన్ కొరకు స్లాట్ బుక్ లో సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గ్రీవెన్స్ డే లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఆరోగ్యాన్ని పరి రక్షించుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 01, మేజర్ న్యూస్: పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీ విరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీ విరమణ చేస్తున్న ఎస్. ఐలు వెంకటేశ్వర్లు, రవి, యాదగిరి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, ప్రభాకర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పని చేయడమే కాకుండా క్లిష్ట సమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతి యుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడానికి ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమములో అదనపు డీసీపీ సురేష్కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్, ఆర్.ఐలు శ్రీధర్,చంద్రశేకర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్కుమార్తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పెద్దఎత్తున మొక్కలు నాటుటకు

# కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయండి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూలై 01, మేజర్ న్యూస్: వన మహోత్సవంలో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటుటకు పటిష్ట కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో వరంగల్ జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వన మహోత్సవంలో భాగంగా ఈనెల 7వ తేదీలోగా పెద్ద ఎత్తున సామూహికంగా మొక్కలు నాటుటకు కొన్ని అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకొని సిద్ధంగా ఉండాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు కెనాల్, చెరువు గట్లు, అటవీ తదితర ప్రాంతాలను శాఖల వారీగా గుర్తించి నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచుకొని గుంతలు త్రవ్వి సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిడబ్ల్యూ ఎంసీ ఉప కమిషనర్ కృష్ణ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ సదానందం, డిపిఎం రేణుక, డిప్యూటీ డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు

